క్లుప్తంగా

ఒకటో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు

జరుగుమల్లి: బాలల ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం ప్రకారం 2024–25లో 1వ తరగతిలో ప్రవేశానికి 5 మార్చి 24 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మండల విద్యాశాఖాధికారి బత్తల నాగేంద్ర వదన్ తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో 1వ తరగతిలో పేదలు, అనాథలు, దివ్యాంగులు, ఆర్థికంగా, సామాజికంగా, వెనుకబడిన తరగతిలకు చెందిన వారికి 25 శాతం సీట్లు కేటాయించారన్నారు. జరుగుమల్లి మండలంలో రెండు ప్రయివేటు పాఠశాలల్లో (సహస్రా స్కూల్, యస్ఆర్‌బ యూపీ స్కూల్) ప్రవేశం కల్పిస్తారు. ఈ నెల 25 వ తేదీ లోపు ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ తెలిపారు. గ్రామ,వార్డు సచివాలయాలు, నెట్ సెంటర్లు, మీ సేవా కేంద్రాలు, మండల విద్యా శాఖ అధికారి కార్యాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

ప్రజారోగ్యమే జగనన్న లక్ష్యం



రామచంద్రాపురంలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ కావ్యశ్రీ

జరుగుమల్లి: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని డాక్టర్ కావ్యశ్రీ తెలిపారు. రామచంద్రాపురం గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 81 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. హెచ్ఎస్ చంద్రశేఖర్, లక్ష్మీ పద్మలత, స్వాతి ఆశలు పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతి పూజ

హనుమంతునిపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో శనివారం సరస్వతి పూజ నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హెచ్ఎం సురేష్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

75 పొగాకు బేళ్లు తిరస్కరణ



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శనివారం జరిగిన వేలంలో వివిధ కారణాలతో 75 పొగాకు బేళ్ల వ్యాపారులు తిరస్కరించారు. తూర్పునాయుడుపాలెం, కాకుటూరివారిపాలెం గ్రామాలకి చెందిన రైతులు 1059 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 984 కొనుగోలు జరిగగా, 75 బేళ్ల తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 231 కాగా, కనిష్ట ధర రూ. 220 పలకగా, సరాసరి రూ. 228. 75 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 21 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన



ఊళ్లపాలెంలో రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ అనసూర్యమ్మ

సింగరాయకొండ (మద్దిపూడి): సింగరాయకొండ మండలంలోని ఊళ్లపాలెం పంచాయతీ బేసిన్ పల్లెపాలెంలో శనివారం ఉదయం సుమారు 5 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు సర్పంచ్ పాకనాటి అనసూర్యమ్మ శంకుస్థాపన చేశారు. సర్పంచ్ అనసూర్యమ్మ మాట్లాడుతూ మంత్రి సురేష్ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేశామని వివరించారు. పాకనాటి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ ఆదినారాయణ, కారాని నాగేశ్వరరావు, కోటిరెడ్డి, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ.7,69,275

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం శనివారం రూ.7,69,275 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. ఆదాయంలో భాగంగా కుంకుమార్చన రూ.28,480, తలనీలాలు రూ.29,025, ప్రత్యేక దర్శనం రూ.2,30,900, లడ్డుప్రసాదాలు రూ.2,13,230, అన్నదానం రూ.1,83,100, రూమ్‌అద్దెలు రూ.32,540 వచ్చినట్లు పేర్కొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు



మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్, పక్కన రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణ రెడ్డి

కనిగిరి రూరల్: అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించినట్లు వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని తుమ్మగుంటలో సచివాలయ భవన సముదాయాలను శనివారం దద్దాల నారాయణ యాదవ్, ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ ఇండ్లా రత్తమ్మ, ఓబులేసుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దద్దాల మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల వద్దకు పాలనను తెచ్చినట్లు చెప్పారు. అధికారులు గ్రామాల్లోకి, ఇళ్ల వద్దకే వచ్చి ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా పాలన అందించినట్లు చెప్పారు. ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య పాలనను సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే అమలు చేస్తున్నారని కొనియడారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మా రెడ్డి, కటికల వెంకటరత్నం, వెంకట్రావు, శివరామయ్య, సుధాకర్, ఇశ్రాయేలు, శ్రీను, బాలనరసయ్య, రామయ్య, బాల అంకయ్య, శ్రీను, కృష్ణాయ్య, లక్ష్మయ్య, ఓబయ్య, ఓబులేసు, నాగయ్య, రామయ్య పాల్గొన్నారు.

దద్దాల కోసం కదం తొక్కిన యువత



కనిగిరిలో దద్దాల నారాయణను బైక్ పై ఎక్కించుకున్న చింతల చెరువు సత్యన్నారాయణ రెడ్డి



కనిగిరి: ఉత్సాహంగా సాగుతున్న బైక్ ర్యాలీ..



పామూరు: మాట్లాడుతున్న దద్దాల నారాయణ యాదవ్, పక్కన చింతలచెరువు

- దద్దరిల్లిన కనిగిరి

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కోసం పార్టీ యూత్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ యూత్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే డాక్టర్ నాయబ్ రసూల్, సిరుప గోవర్ధన్ రెడ్డి, దేవకి రాజీవ్‌ల నేతృత్వంలో సుమారు 500 బైక్‌లతో పట్టణ పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. జై జగన్, జైజై దద్దాల నినాదాలతో పట్టణమంతా మార్మోగింది. దద్దాలను ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి బైక్‌పై ఎక్కించుకుని ర్యాలీలో అగ్రభాగాన నిలిచారు. అనంతరం స్థానిక పామూరు బస్టాండ్‌లో ప్రచార కాన్వయ్‌పై సభ నిర్వహించారు. దద్దాల మాట్లాడుతూ సామాన్య మధ్య తరగతి కుటుంబానికి చెందిన, యువకుడైన తనను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గుర్తించి కనిగిరికి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారని కొనియడారు. ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి మాట్లాడుతూ జగనన్న అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఇంట్లో వివరించాలన్నారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, పొత్తుల జిమ్మిక్కులు చేసినా .. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ 175కి సీట్లు 175 సీట్లు గెలవడం ఖాయమన్నారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, జెడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, అత్యాల జకన్న, ఎస్‌కే ఖాజా, కటికల వెంకట రత్నం, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్. మాణిక్యరావు, సిరుప వెంకట గోవర్ధన్ రెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, చింతం శ్రీనివాసుల యాదవ్, దాసరి మురళి, శ్రీరాం సతీష్, పండ్ల ఖాదర్, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, సిద్దారెడ్డి, పెన్నా ఏడుకొండలు, జి. అబ్రహం లింకన్, నక్కా రామకృష్ణా, దేవరాజ్, న్యాయవాది ఫయాజ్, పలుకూరి భాస్కర్, కె. రామసుబ్బారెడ్డి, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి జగన్‌ను సీఎంగా చేసుకుందాం

పామూరు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కనిగిరి కొండపై వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేద్దామని డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, రచింతలచెరువు సత్యనారాయణరెడ్డి అన్నారు. రావిగుంటపల్లెలో శనివారం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలో సుమారు 20 వేల మందికిపైగా పేదలకు నివేశనాస్థల పట్టాలు పంపిణీచేయడంతో పాటు రిజిస్ట్రేషన్ చేసి పూర్తి హక్కులు కల్పిస్తున్నామన్నారు. అయ్యన్నకోటలో ప్రచారం, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కల్లూరి రామిరెడ్డి, షేక్ చాంద్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, కేతు రమేష్‌రెడ్డి, కటికల వెంకటరత్నం, జొన్నలగడ్డ గోవిందయ్య, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, పుట్లూరి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కనిగిరి రూరల్: అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో దద్దాల నారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు రూ. 46 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, ఒకేరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, గురుప్రసాద్, కటికల వెంకటరత్నం, జి. బొర్రారెడ్డి, శ్రీరాం సతీష్, ఎస్‌కే ఖాజా, చింతం శ్రీను పాల్గొన్నారు.

సీఎం సహాయక నిధి చెక్కు పంపిణీ

హనుమంతునిపాడు: మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన నిరు పేద వేశపోగు జాన్ కుటుంబానికి రూ. 50 వేలు సీఎం సహాయక నిధి నుంచి వచ్చిన చెక్కును శనివారం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాన్ భార్య వేశపోగు సువార్తమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలన మరణించారు. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయక నిధి నుంచి వచ్చిన రూ. 50 వేలు చెక్‌ను అందజేశామన్నారు. జెడ్పీటీసీ కస్తూరెడ్డి, మండల నాయకులు కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేశపోగు గురుప్రసాదు, గ్రామ కన్వీనర్ కస్తాల బాలాజీ, జాన్ తదితరులున్నారు.

వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలి

కనిగిరి రూరల్: సంక్షేమ లబ్ధిదారులంతా త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని పార్టీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. పట్టణంలోని 15వ వార్డులో ప్రచార కార్యక్రమం శనివారం జరిగింది. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్, ఆర్. మాణిక్యరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, కటికల వెంకటరత్నం, కౌన్సిలర్లు రామనబోయిన శ్రీను, దేవరాజ్, శ్రీరాం సతీష్, జి. అబ్రహం లింకన్, ఎస్‌కే ఖాజా, పండ్ల ఖాదర్, చింతం శ్రీను, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, కనమర్లపుడి లక్ష్మీ మోహన్, న్యాయవాది ఫయాజ్, మూలే గోపాల్‌రెడ్డి, ముద్దా బాబు, సదానందం, ఆదాం, ఎస్‌కే రసూల్, షాహిద్ జిలాని, కృష్ణారెడ్డి, ఎస్‌కే ఖాదర్ బాషా, భాగ్యమ్మ, భారతి, నాగమణి, మన్సూర్ పాల్గొన్నారు. లింగారెడ్డిపల్లిలో నారాయణ యాదవ్‌ను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింట ప్రచారం శనివారం జరిగింది. చందా నరసారెడ్డి, చిలంకూరి నాగార్జున రెడ్డి, తిరుపతిరెడ్డి, సంగటి మహేంద్రారెడ్డి, కొండా చలపతిరెడ్డి, గాలిబోయిన వెంకటేశ్వర్లు, బాలకోటయ్య, ఏసురత్నం, వెంగయ్య, వీరనారాయణరెడ్డి పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి చెక్కు అందిస్తున్న దద్దాల



కనిగిరి: చెక్కులు పంపిణీ చేస్తున్న దద్దాల నారాయణ, వైఎం ప్రసాద్‌రెడ్డి



కనిగిరి: ఇంటింటి ప్రచారంలో దద్దాల నారాయణ యాదవ్

పొట్టి శ్రీరాములు త్యాగమూర్తి



మద్దిపూడి: పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్



నర్రమారెళ్లలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



మద్దిపూడిలో వాసవి, వనితా క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో నివాళి

సింగరాయకొండ (మద్దిపూడి): ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గర్వించదగిన మహానేత పొట్టి శ్రీరాములు అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొనియాడారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో శనివారం జరిగిన పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకల్లో మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టిశ్రీరాములు చేసిన త్యాగనిరతిని కొనియాడారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వాసవీక్లబ్, వనితాక్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు బచ్చు కోటేశ్వరరావు, యేల్చూరి భవాని పొట్టి శ్రీరాములు విగ్రహానికి వాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి, సోమిశెట్టి సురేష్, గాదంశెట్టి గుప్తా, క్లబ్ సెక్రటరీ కొత్తమాసు ఉదయలక్ష్మి, ట్రెజరర్ శ్రీరాం సుశీలదేవి, మామిడి రామ్మూర్తి, గోనుగుంట శ్రీనివాసరావు, పబ్బిశెట్టి శ్రీనివాసులు, కొత్తూరి శ్రీ రంగనాయకులు, మట్టా సుబ్బారావు, గాదంశెట్టి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

పామూరు: అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు మండల కేంద్రమైన పామూరుతోపాటు మండలంలోని పలుగ్రామాల్లో శనివారం నిర్వహించారు. విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నర్రమారెళ్ల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎం ఎస్‌కే మహబూబ్‌బాషత తోట రమేష్, బి.కోటేశ్వర రావు, నెల్లూరి నీరజ, సుజాత, డి.నాగేశ్వరరావు, ఎస్‌వీ ప్రసాద్, ఇ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

సింగరాయకొండ (మద్దిపూడి): సార్వత్రికల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని కావున రాజకీయపార్టీలు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని తహసీల్దార్ భవానీ శంకర్ హెచ్చరించారు. సింగరాయకొండ ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. రాజకీయపార్టీల కార్యక్రమాలకు అధికారులు దూరంగా ఉండాలని సూచించారు. ఎన్నికల అధికారులు గ్రామాల్లో తిరుగుతూ రాజకీయ పార్టీల పనితీరును గమనించాలన్నారు. ఎంపీడీఓ నగేష్‌కుమారి, మండల, అధికారులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: కనిగిరి డివిజన్ ఏసీ ఆర్‌ఓ పి.జాన్ ఇర్వీన్ హనుమంతునిపాడు మండలంలోని హాజీపురం పోలింగ్ కేంద్రం పరిధిలో సందర్శించి ఓటుపై అవగాహన కల్పించారు. 85 సంవత్సరాలు పైడిన ఓటర్లు, వికలాంగులు పోలింగ్ బూత్ వద్దకు వెళ్లి ఓటు వినియోగించుకోలేని వారి కోసం ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా హోం ఓటుకకు అవకాశం కల్పించిందన్నారు. హాజీపురం, సీతారాంపురం, ముప్పళ్ళపాడు, వీరరాంపురం పోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహించారు. తహసీల్దార్ కిషోర్‌రెడ్డి, బూత్ లెవల్ బీఎల్‌ఓస్, సైదులు, షేక్ రసూల్, నారాయణరావు, రాజీవ్ రెడ్డి తదితరులున్నారు.

సచివాలయాలు అంటే దేవాలయాలు



కె. ఉప్పలపాడులో సచివాలయం ప్రారంభిస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



మద్దిపూడిలో మంత్రి సురేష్‌కు స్వీట్లు తినిపిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



టంగుటూరు: డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

- మంత్రి, ఆదిమూలపు సురేష్
- కె. ఉప్పలపాడులో సచివాలయ, రైతు భరోసా, హెల్త్ సెంటర్ భవనాలు ప్రారంభం

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయాలు ప్రజల పాలిట దేవాలయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. కొండపి మండలంలోని కె. ఉప్పలపాడులో నూతనంగా నిర్మించిన సచివాలయ, రైతు భరోసా, హెల్త్ సెంటర్ భవనాలు మంత్రి శనివారం ప్రారంభించి, పల్లె పల్లెకు సురేషన్న సిద్ధం కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సులువుగా ప్రభుత్వ సేలందించేందుకే జగనన్న సచివాలయం, రైతు భరోసా, హెల్త్ సెంటర్ ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వంలో పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందాలంటే మండల కార్యాలయాలు చుట్టూ తమ కూలీ పనులు మానుకొని నెలలు తరబడి తిరిగే వారన్నారు. ఇప్పుడు గ్రామంలోనే ఒక సచివాలయం ఏర్పాటు చేసి ఇంటి ముంగిటకే అర్హతే ప్రమాణికంగా ఏటువంటి లంచాలకు తావు లేకుండా అందుతున్నాయని చెప్పారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి రూ. 1 లక్ష నుంచి రూ. 10 లక్షల వరకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ అయ్యారన్నారు. అనంతరం పల్లె పల్లెకు సురేషన్న సిద్ధం కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకొని, పచ్చాకు అల్లుతున్న కూలీలతో కాసేపు ముచ్చటించారు.

కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగయ్య, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, స్థల దాత డాకా కోటిరెడ్డి, జెడ్పీటీసీ మారెడ్డి అరుణ కుమారిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, వాకా శ్రీకాంత్, పాలవల్లి శంకరరెడ్డి, సర్పంచ్ రావినూతల దయామణి, ఎంపీటీసీ డాకా విజయలక్ష్మి, వాకా మధుసూదనరెడ్డి, వాకా వెంకారెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతలపల్లి హరిబాబు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండపి(మద్దిపూడి): వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమితులైన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కె. ఉప్పలపాడులో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి శనివారం వచ్చిన సందర్భంగా పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఢాకా పిచ్చిరెడ్డి నివాసంలో మంత్రి సురేష్‌కు స్వీట్లు తినిపించి సంబరాలు చేసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించి పార్టీ జెండా ఎగురవేస్తామని హామీ ఇచ్చారు. మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగం, మల్లవరపు రాఘవరెడ్డి, బత్తిన మదన మనోహరరావు, మండల జేసీఎస్ కన్వీనర్లు గొట్టిపాటి మురళి, తాటికొండ రామచంద్రరావు, చింతపల్లి హరిబాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సురేష్‌కు శుభాకాంక్షలు

టంగుటూరు: కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ని ప్రకటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

ఒక్క అవకాశం ఇవ్వండి



సింగరాయకొండ మండలం సోమరాజుపల్లి ఆర్బీకేను ప్రారంభించిన మంత్రి సురేష్

సింగరాయకొండ (మద్దిపూడి): ఒక్క అవకాశం ఇస్తే.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సింగరాయకొండ మండలం సోమరాజుపల్లి, కొండపి మండలం కె. ఉప్పలపాడులో శనివారం ఉదయం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు.

సింగరాయకొండ మున్సిపాలిటీ స్థాయికి ఎదగడానికి అన్ని రకాల వసతులున్నాయని రాబోయే మండలాన్ని మున్సిపాలిటీగా మార్చటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన మూడు నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని ఇది ట్రెలర్ మాత్రమేనని రాబోయే ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి ఏవిధంగా ఉంటుందో సినిమా చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే స్వామి స్థానికంగా ఉండి నియోజకవర్గాన్ని ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. సింగరాయకొండ మండలం సోమరాజుపల్లిలో రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్, కొండపి మండలం కె. ఉప్పలపాడులో రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌ను పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్ గజమాలతో సత్కరించారు. పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో బుద్ధ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఎంపీడీఓ నాగమణి, పలు విభాగాల నేతలు సామంతుల రవికుమార్‌రెడ్డి, ఆరికట్ల కోటిలింగం, మారెడ్డి అరుణకుమారి, యన్నాబత్తిన సరోజ, వేముల ప్రసాద్, గొట్టిపాటి మురళి, ప్రసాద్, కె. రత్నప్రభ, సుధాకర్, మారెడ్డి వెంకటాద్రి, ఢాకా పిచ్చిరెడ్డి, అళ్ల శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ బ్రహ్మయ్య, గోవిందయ్య, రత్నప్రభ, డాక్టర్ వంశీధర్, సయ్యద్ మసూద్ అలీ పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

హనుమంతునిపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 73 మంది పదో తరగతి విద్యార్థులకు, పరీక్ష సామగ్రి, ప్యాడ్లు, పెన్నులు శనివారం కనిగిరి ఆక్స్‌ఫర్డ్ స్కూల్ ఆధ్వర్యంలో అందజేశారు. హెచ్ఎం జీవీ. సురేష్‌బాబు అభినందలు తెలిపారు. ఉపాధ్యాయులు బొప్పరాజు సుబ్బారావు, ఎలిక వెంకట్రావు, నాగయ్య, రామయ్య, నాలి వెంకటయ్య, వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, శేషారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిక



మంత్రి ఆదిమూలపు సురేష్ సమక్షంలో పార్టీలోకి చేరుతున్న టంగుటూరు నేతలు

టంగుటూరు: టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీ లోకి వచ్చిన టంగుటూరు గ్రామానికి చెందిన వారికి మంత్రి సురేష్ సింగరాయకొండలోని తన కార్యాలయంలో శనివారం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తుమ్మా మస్తాన్‌బాబు ఆధ్వర్యంలో పొరాబత్తిన శ్రీహరిబాబు, మట్టిగుంట వంశీ, గునితోటి వంశీ, చిరంజీవి, గడ్డం చిరంజీవి, పటాపంజుల శ్రీనివాస్‌కు చెందిన ఆరు కుటుంబాల వారు ఉన్నారు. గిరి మనోజ్ఞ పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవాలి



బూత్ లెవల్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న చింతలచెర్వు

వెలిగండ్ల: వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరలా సీఎం చేసుకునే బాధ్యత అందరిపై ఉందని ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, కనిగిరి ఎన్నికల పరిశీలకులు చింతల చెర్వు సత్యనారాయణ రెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీటీసీ క్యాంప్ ఆఫీసులో బూత్ లెవల్ కమిటీ సమావేశం శనివారం సాయంత్రం నిర్వహించారు. పథకాలన్నీ నిరంతరం కొనసాగాలంటే సీఎం జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. గుంటక తిరుపతిరెడ్డి, రామన తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, పొల్ల సుబ్రహ్మణ్యం, కాకర్ల వెంకటేశ్వరరావు, వై. నాగూర్ యాదవ్, ఎలికా నారాయణ, గాలి తిరుపతిరెడ్డి, చెన్నకేశవులు, టి. నవకుమార్ పాల్గొన్నారు.